Vol. XII

No. 3.

25th November, 1971.
(Thursday)
4th Agrahayan, 1893 S.E.

# ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

## CONTENTS

PAGES

Condolence Motion :

re: Demise of Sri Alluri Krishna Rao, M.L.A., (Adopted.) ... 157

Election of the Speaker. ... 164

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, HYDERABAD AT M/S. THE NELLORE PRINTERS' ASSOCIATION, NELLORE.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

Forty Sixth day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 25th November, 1971.

The House met at Half-Past-Eight of the Clock.

(Mr. Dy Speaker in the Chair)

### CONDOLENCE MOTION

RE'— DEMISE OF SRI ALLURI KRISHNA RAO, M. L. A.

Mr. Deputy Speaker — I regret to inform the House regarding the demise of Sri Alluri Krishna Rao, Member, Andhra Pradesh Legislative Assembly I request the Leader of the House to move the Condolence Motion.

The Chief Minister (Sri P V. Narasimha Rao) — Sir, I beg to move :

"That this House places on record its sense of sorrow at the demise of Sri Alluri Krishna Rao, Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr Deputy Speaker :— Motion moved.

శ్రీ పి. వి. నరసింహారావు :— అధ్యక్షా, ఈరోజు పుదయం ఐదున్నర గంటలకు నాకు హఠాత్తుగా కృష్ణారావుగారి మరణం గురించి తెలిపారు. చాలా అకస్మాత్తుగా, తలవని తలంపుగా జరిగిన దుస్సంఘటన ఇది. నిన్నటివరకు—రాత్రి ఒంటి గంటన్నర వరకు వారు బాగానే వున్నారు. మాట్లాడుతూనే వున్నారు. ఆరోగ్యంగానే ఉన్నారు. హఠాత్తుగా డైబటిక్ కోమా అన్నది వచ్చి వారు మరణించినట్లు తెలుస్తున్నది. ఇది చాలా దుఃఖకరమైన విషయము. కృష్ణారావుగారి మరణంతో ముఖ్యముగా పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా గట్టి కార్యకర్త, ప్రజాసేవకుడు లేకుండా పోయారని చెప్పటానికి విచారిస్తున్నాను. ఆయన అన్నదేవర పేట గ్రామ వాస్తవ్యులు, ఒక మంచి రైతు

కుటుంబమునుంచి వచ్చినవారు. 15, 20 సంవత్సరాలనుంచి వారు సార్వజనికంగా అన్ని రంగాల్లో పనిచేస్తూ ఉండినారు. వారు కొంతకాలం స్థానిక పంచాయితీ సమితి అధ్యక్షులుగా ఉన్నారు. ఈ 4, 5 సంవత్సరాలలో వారు తమ నియోజకవర్గంలో ప్రజలకు చేసిన అమోఘమైన సేవను అక్కడి ప్రజలు ఎంతో ప్రశంసిస్తున్నారని యీ రోజు ఉదయం మిత్రులు నాకు చెప్పారు. వారు హరిజనులకు, గిరిజనులకు ఎంతో సేవ చేసినారు. వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించటములో వారు చాలా శ్రద్ధ వహించారని మిత్రులు చెప్పారు. అటువంటి ప్రజాసేవచేసిన ప్రజా సేవకులు ఇంత ఆకస్మికముగా మరణించడము మనకు చాలా దుఃఖకరమైన విషయము. వారి ఆత్మకు శాంతి కలగాలని నేను కోరుతూ వారి కుటుంబానికి మన సంతాపాన్ని తెలియజేస్తున్నటువంటి యీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. కృష్ణారావుగారు మాకు సన్నిహితంగా కూడ తెలుసు. వారు పశ్చిమ గోదావరి జిల్లాలో మంచి రైతు కుటుంబములో పుట్టారు. ఆ ప్రాంతంలో రైతాంగానికేకాక పేద ప్రజానీకానికి అన్ని విధాలా ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ సహాయపడిన వ్యక్తి, సంస్కృతి సాంప్రదాయం కలిగిన కుటుంబంలో పుట్టి పనిచేస్తూ వచ్చారు. వారు చాలా సహృదయులు. వారు కొంతకాలంనుంచి అస్వస్థులుగా ఉండినారు. వారు రాత్రి డైబటిక్ కోమా వచ్చి చనిపోయారు. వారు శాసనసభా కార్యక్రమాలలో పాల్గొనాలని ఇక్కడకు వచ్చి చనిపోయారు. వారి కుటుంబానికి మా సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— అధ్యక్షా, కృష్ణారావుగారు ఆడంబరం లేనటువంటి ప్రజా సేవకుడు గత నాలుగు సంవత్సరాలుగా ఆయనతో ఉన్న పరిచయంబట్టి చూస్తే — తన కార్యక్రమాన్ని చాలా ప్రశాంతంగా కొనసాగించుకొనే ఒక ఉత్తమ ప్రజాసేవకుడు. ఆయన అని అనిపిస్తుంది. దురదృష్టవశాత్తు ఆయన డైబటిక్ కోమాతో అర్ధరాత్రి కొంచం బాధపడి తెల్లవారుజామున పోవటం విచారకరము. వారి మరణం పశ్చిమ గోదావరి జిల్లా వాసులకు మాత్రమే కాకుండా మన ఆంధ్రప్రాంతానికే తీరని లోటని నేను భావిస్తున్నాను. వారి కుటుంబానికి మా పార్టీ పక్షాన గాఢమైన సానుభూతి తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. సాధారణంగా జరుగుతున్న విధంగా యీ హవుస్‌ను అడ్జర్న్ చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ సి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. జాతస్య మరణం ధృవం అన్నట్లు— పుట్టినవారందరు గతించక తప్పదు. అయితే వారు బ్రతికున్నప్పుడు చేసిన పని— వారు చనిపోయిన తర్వాత అది వారికి ప్రతిబింబముగా, వారు చేసిన సేవకు ఒక చిహ్నంగా నిల్చిపోతుంది. వారు తమ నియోజకవర్గములో గ్రామాలన్నింటికి విద్యుద్దీకరణలో చాలా కృషిచేశారని తెలుసుకొని చాలా సంతోషపడ్డాను, వారు తమ నియోజకవర్గంలో ప్రజల కొరకు నిర్విరామంగా కృషిచేసేవారని, రైతు కుటుంబానికి చెందిన పెద్ద అని, వారు పేదల ఎడల అత్యంత భక్తిశ్రద్ధలతో సేవ చేస్తూ ఉండేవారని తెలుసుకొని చాలా సంతోషపడ్డాను. ఎప్పుడో అప్పుడు అందరం పోయేవారమే. అయితే మనం చేసే పని మన తర్వాత నిలబడి మన తరఫున మాట్లాడుతుంది. అయితే ఆసెంబ్లీ సెషన్ ఉన్నప్పుడు యీ విధంగా మరణించే గౌరవం ఏ ఒకరికో దక్కుతుంది. వారికి ఆ గౌరవం దక్కింది. వారు చాలా పెద్దలు. నిరాడంబరంగా ఉంటారు. అసెంబ్లీలో ఎపుడూ మాట్లాడి ఎరుగరు. చాలా మౌనంగా ఉంటారు. కాని వారికి కార్యదీక్ష ఎక్కువగా ఉంది. వారి మరణానికి నా . సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్) :— అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కృష్ణారావుగారు మా జిల్లాకు సంబంధించినటువంటి సభ్యులు. వారితో నాకు దాదాపు 10, 12 సం.లనుంచి పరిచయం ఉంది. నిన్నవారు శాసనసభకు వచ్చినప్పుడు కొంతమంది మిత్రులు వారితో— మీరు కొంత అనారోగ్యంగా ఉన్నారు. హాస్పటల్‌లో అడ్మిట్ అవండి అని సలహా ఇస్తే- నాకు ఏమీ అనారోగ్యం లేదు, ఫరవాలేదు- అని చెప్పినారు. రాత్రి ఒంటిగంటకు వారి బంధువులు మిత్రులు డాక్టర్‌ను పిలుచుకువచ్చి- వారిని హాస్పటల్‌లో అడ్మిట్ చేయిద్దామనుకొంటే- డాక్టర్ బయట మిత్రులతో వారు బ్రతకడం కష్టమని చెప్పటం జరిగింది. వారు తెల్లవారుజామున 3 గం.కు మరణించడం జరిగింది. కృష్ణారావుగారు మా జిల్లాలో మెట్ట ప్రాంతాలనుంచి వచ్చిన వ్యక్తి. డెల్టా ఏరియాలో మెట్ట ప్రాంతాలను అభివృద్ధిచేయాలని, విద్యుద్దీకరణ చేయించాలని వారు తాపత్రయంతో కోరికతో - ఆ ప్రాంత అభివృద్ధికి కృషిచేసిన సేవకుడు. వారి మరణం ముఖ్యంగా మెట్ట ప్రాంతాలవారికి తీరని లోటని భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా పార్టీ తరఫున బలపరుస్తూ వారి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము. గత నాలుగు మాసాల్లో సంవత్సరాలలో నలుగురు సభ్యులు పరమపదించడం చాలా శోచనీయమైన సంఘటన. జాతస్య మరణం ధృవం అని అందరు చెపుతూ ఉంటారు. కాని రాజకీయాలలో ప్రవేశించినప్పుడు ఏ కొద్ది మందో మాత్రమే దీనిని గమనించి వారి వారి స్థాయిలో దేశానికి ఇతోధికంగా సేవ చేయడం అనేది మనకందరికి తెలుసు. రాజకీయాలలో ప్రవేశించగానే ఏదో కుతంత్రం మొదలు పెట్టడం తద్రీత్యా మొత్తం రాష్ట్రం దేశం నాశనం కావడం మనం చూస్తున్నాము. అటువంటిది కాకుండా తను ఏ కాన్‌స్టిట్యుయన్సీలో శాసనసభ్యుడిగా ఎలక్ట్ అయ్యాడో ఆ నియోజకవర్గ శాసనసభ్యుడిగా తన విధ్యుక్త ధర్మం నెరవేస్తున్నారో, అటువంటివారు నిజంగా సేవ చేస్తున్నటువంటివారు, అయినారు. అందులో వీరు ఒకరు. ఇవ్వాళ ప్రొద్దున నేను చూచినప్పుడు వారిలో చనిపోయిన చిహ్నాలు కనబడలేదు. నిద్రపోయినట్లుగా ఉన్నది. ఇటువంటి దుర్భరపరిస్థితులు భగవంతుడు ఎందుకుగాను చేస్తూ ఉంటాడో మనకు తెలియదు. వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తున్నాను, మా పార్టీ తరఫున దీనిని బలపరుస్తున్నాము.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :— అధ్యక్షా. సభా నాయకుడు, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టినటువంటి ఈ సంతాప తీర్మానాన్ని విచారంతో బలపరుస్తున్నాము. కృష్ణారావుగారి సంగతి తెలియనటువంటివారు లేరు. వారు ఎప్పుడూ నవ్వు ముఖంతో చాలా హుషారుగా సంతోషంగా ఉండేవారు. ఒకసారి వారితో అప్పులు యిచ్చే సందర్భంలో ప్రభుత్వాలు వడ్డీ రేటు తగ్గించాలంటే తగ్గించలేకుండా పోతున్నారు, పెట్టుబడిదారుగా ఉండేవారు వడ్డీ రేటు తగ్గించే విషయం పట్టుదల పట్టి ప్రభుత్వం ద్వారా, మనిలెండర్స్ విషయంలో మీరు కృషి చేసి ముఖ్యమంత్రిగారికి చెప్పి అయినా దానికి బాన్ పెట్టించే ఏర్పాటు చేస్తే మంచిది అని చెప్పిన సందర్భంలో వారు ఏమి అన్నారు అంటే - ఏమి చేస్తామయ్యా, నాకు సంబంధించినవారు ఉంటే మేము చెప్పినా వినకుండా, నాలుగు రూపాయలు, అయిదు రూపాయలు వడ్డితో వసూలు చేస్తూ ఉంటే చెప్పినాకూడా వినేటట్లు లేరు. ఈ డబ్బు అంతా ఇట్లా వసూలు చేసుకొనిపోయేటప్పుడు కట్టుకొనిపోతారా అని యెంతో ఆందోళనతో, ఆదుర్దాతో మాట్లాడి కొన్ని కొన్ని విషయాలు చెప్పారు అనుకోండి. అవన్ని యిక్కడ ఏకరువు పెట్టడం భావ్యంకాదు. వారి హృదయం యెంత సున్నితమైనదో, యెంత పవిత్రమైనదో సామాన్య ప్రజలు పడే యిబ్బందులలో వారు యెంత ఆందోళన పడుతున్నారనే విషయాన్ని వ్యక్తం చేయడానికి అది ఒక మచ్చుతునకగా మనవి చేస్తున్నాను. అలాంటివారు పోవడం, పుట్టిన ప్రతివాడు గిట్టుతాడు ఐతే వారు చేసిన మంచి పనులు, వారు చూపించిన వరవడి, వారితో పోవడానికి యిష్టం లేదు. బలవంతంగా యమధర్మరాజు వచ్చి తీసుకుపోవలసిందే, కాని మనం ఉన్నన్నాళ్లు వారు పెట్టిన వరవడిని అనుసరిస్తూ సామాన్య ప్రజలకు సేవ చేసే భాగ్యము

కలిగించుకుంటూ ఉంటే అదే వారి ఆత్మకు శాంతి కలుగుతుంది. వారు పెంపొందించిన సూత్రాలు ఆచరణలో పెట్టడం మనకు కూడా బాగా ఉంటుంది. నేను నా యొక్క గాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి నా యొక్క సానుభూతిని తమ ద్వారా తెలుపుకుంటున్నాను అని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానం అల్లూరి కృష్ణారావుగారి అకాల మరణానికి నా సానుభూతిని సంతాపాన్ని ప్రకటిస్తున్నాను. దురదృష్టవశాత్తు కొత్త మంత్రివర్గం వచ్చి ఇక్కడ కూర్చుని మూడు రోజులు అయ్యాయి. ఈ మూడు రోజులలో షుమారు నాలుగు సంవత్సరాలు పైగా మనతో సహచరులుగా ఉన్నటువంటి శాసనసభ్యులు శ్రీ అల్లూరి కృష్ణారావుగారు ఆకస్మికంగా మధ్య వయస్సులో మరణించడం విషాదకరమైన విషయం, చనిపోయి నటువంటి వారికి కష్టాలు ఉండవు. కష్టాలన్నీ బ్రతికివున్నవారికే. వెంటాడుతున్నటు వంటి మరణం నుంచి మానవుడు చాల గుణపాఠాలు నేర్చుకోవలసి ఉంటుంది అని ఉత్తమమహానాయకులయొక్క నీతి ప్రబోధాన్ని మనం మరచిపోవడానికి వీలు లేదు. ఒక జీవిత యాత్రగడిపి, ఆ జీవితయాత్ర ఆకస్మికంగానో ఆలస్యంగానో ముగించిన పిమ్మట బ్రతికిఉన్నటువంటి ప్రజలు ఆ మనిషిలో ఉన్న మంచి గుణాలను ఆదర్శంగా చేసుకొని పెంపొందించుకోవడానికి ప్రయత్నం చేయాలి. చెడ్డగుణాలు ఏవి కూడ తమను వెంటాడ కుండా కాపాడుకోవలసిన బాధ్యత మృత్యువు గుణపాఠం నేర్పాలి. మనుష్యులు ఆఖరి దశలో వారు చేసినటువంటి మంచి ఆదర్శంగా ఉంచేనే జీవితం యొక్క పరమార్థాన్ని పొందినవారు అవుతారు. శాసనసభ్యుడు, ప్రజలయొక్క ప్రతినిధి ప్రజాస్వామ్యయుగంలో బృహత్తర బాధ్యతతో పోరాడుతున్నటువంటి వ్యవస్థలో భాగస్వాములుగా వున్నప్పుడు ఈనాడు ఈ సహచరుడిని కోలుపోయినప్పుడు మన విచారాన్ని ప్రకటించడమే కాకుండా దానికితోడు మనం ఒక ప్రతిజ్ఞ కూడ తీసుకోవలసి ఉంటుంది. ఈనాడు జీవిస్తున్నటువంటి మనం న్యాయం ధర్మం కాపాడడానికి మనం పూనుకోకపోయినట్లయితే, ఈనాడు సమాజంలో ప్రజలకు జవాబుదారీ అవవలసినటువంటి మనం బాధ్యతలను నెరవేర్చకపోయి నట్లయితే ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో మనం జీవిస్తూ మనం నిజంగా బాధ్యతలు నిర్వహించలేని పక్షంలో, జీవచ్ఛవం వలె ఉంటామని మనం గమనించవలసి ఉంటుంది. అటువంటి పరిస్థితులలో ఈనాడు మనలను విడిచి యితర లోకాలకు పోయినవారు ఒక బ్రహ్మాండమైన గుణపాఠాన్ని చెపుతున్నారేమోనని అనుకోవలసి వుంటుంది. జీవిత యథార్థం ఇంతే. చావే. బ్రతికినప్పుడు మంచి పనులు చేసి ఇతర ప్రజల యొక్క హక్కులు కాపాడుతూ. న్యాయాన్ని ధర్మాన్ని పాటించడం. భయం పిరికితనం సంకోచం లేకుండా జీవించడమే ఉత్తమోత్తమమైన విషయం అని మృతిచెందిన సహచరులు పాఠం నేర్పుతారు. ఈనాడు లీడర్ ఆఫ్ ది హౌస్ ఈ సభలో ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి, యితర మిత్రులు ప్రకటించిన సంతాపంతో నా సంతాపాన్ని కూడ జోడిస్తూ

కృష్ణారావుగారి కుటుంబానికి నా సానుభూతిని ప్రకటిస్తూ, ఆయన చెందిన పార్టీకి కూడ నా సానుభూతిని ప్రకటిస్తూ నేను కూర్చుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — అధ్యక్షా, కృష్ణారావుగారిని దాదాపు 15 సంవత్సరాల నుంచి ఎరుగుదును. రెండు మార్లు అసెంబ్లీకి వచ్చారు. అంతకు ముందు సమితి ప్రెసిడెంటుగా ఉన్నారు అంతకుముందు జాతీయోద్యమంలో పని చేశారు, ఉన్నవారిలో సౌమ్యులు, తొందరపాటు లేని మనిషి ఆయన చాలా రోజులుగా జబ్బుతో ఉన్నారు డయాబిటీస్‌తో బాధపడుతూ, ఆకస్మికంగా యివాళ చనిపోతారని అనుకోలేదు. సమితిలోగాని అసెంబ్లీలోగాని వారు చేతనైన కార్యక్రమం నిర్వహించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియపరుస్తూ ముఖ్యమంత్రిగారి తీర్మానం బలపరుస్తున్నాను.

श्री बदरी विशाल पित्ती दिवन्गत के प्रति मं अपनी ओर से और अपकी पारटी की ओर से श्रद्धान्जली अर्पित करता हू ।

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (ఎల్లారెడ్డి) .— అధ్యక్షా, మనతోబాటుగాపున్న అల్లూరి కృష్ణారావుగారు ఆకస్మికంగా మరణించారు. నిన్ననే చూశాను వారిని డాక్టర్ దగ్గర కూర్చున్నప్పుడు. ఇవాళ అయన మృతి చెందినందుకు నాకు చాలా విచారంగా వున్నది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన కన్‌డొలెన్సు రిజల్యూషన్‌ను నా తరపున, మా పార్టీ తరపున సపోర్టు చేస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగవలయునని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోన ప్రభాకరరావు (అమలాపురం) — అధ్యక్షా, అల్లూరి కృష్ణారావుగారు నాకు చాలా మంచి స్నేహితుడు. ఆయన జమీందారీ కుటుంబంలో పుట్టారు అంటే చాలా మందికి ఆశ్చర్యంగా ఉంటుంది. అదే వారి నిడారంబర జీవితానికి గీటురాయి. ఎంత ఆస్తి పరుడు అయినప్పటికీ, ఆయన భావాలు పేద ప్రజల కష్టసుఖాల గురించి వుంటూవుండేవి చాలా కాలంగా జబ్బుగా వున్నారు. చాలా బాధపడ్డారు కూడా ప్రైవేటుగా, నిన్న సాయంత్రం నాలుగు గంటల వరకూ కూడ ఆయన సెక్రెటేరియెట్ చుట్టూ ఆయన నియోజకవర్గంలోవున్న ప్రజలయొక్క పనుల గురించి తిరుగుతూనే. చివరి దాకా కూడ ఆయన విధినిర్వహణలోనే వుండి జీవితాన్ని చాలించారు. దాదాపు సాయంత్రంనుండి కూడ డాక్టర్లు చెప్పారు. స్నేహితులు చెప్పారు ఆసుపత్రిలో చేరవలసిందని. బ్రతకడం కష్టమని చెప్పినప్పటికి కూడా, ఆయన నవ్వుతూనే నేను పోయేవాడినికాదు, భయపడ వలసిన అవసరం లేదు అని అంటూనే ఆయన డయబెటిక్ కోమాలో మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తూ, ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :— అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. కృష్ణారావుగారు గోదావరి జిల్లాలలో, ముఖ్యంగా హరిజనులకు, హరిజనుల అభివృద్ధికి చాలా తోడ్పడ్డారు. వారు హరిజనులకు ఏ కష్టాలు వచ్చినప్పటికి, ఏ సమయంలో అయినా సరే వారు ఆ కష్టాలను ఆదుకొని హరిజనులకు చాలా సేవ చేసిన వారిలో వారు ఒకరు. వీరు పోవడంవలన, ముఖ్యంగా గోదావరి జిల్లాలో వున్న హరిజనులు చాలా దురదృష్టవంతులని చెప్పాలి. అటువంటి కృష్ణారావుగారి మరణం యీ రోజున వినవలసిరావడం చాలా విచారకరమైన విషయం. కనుక, వారి ఆత్మకు శాంతి కలుగవలయునని కోరుతూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :— అధ్యక్షా, అల్లూరి కృష్ణారావుగారు గత అయిదు సంవత్సరాలుగా మంచి స్నేహితులుగా వున్నారు. చాలా పెద్ద మనిషి. ఆయన వచ్చేదీ, వెళ్ళేది కూడా యెవరికి తెలియకుండా ఉన్నా బహు ప్రశాంతంగా వుండేవారు. ఆయన సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికి, పేద వర్గాలతో కలసి మెలిసి వుంఢడం స్థానిక అవసరాలపట్ల బహు జాగ్రత్తగా కార్యక్రమాలను నిర్వహించడం, అసెంబ్లీలో ఎంతో ప్రశాంతంగా ఉండి, వారు చేపట్టిన కార్యక్రమాలను సఫలీకృతం చేసుకోడానికి ఎంతో పట్టుదలతో, శ్రద్ధతో చేసేవారు. ఆ రకంగా వారు ప్రజాసేవలో నిమగ్నమై చక్కని కీర్తి సంపాదించారు. వారు నిస్వార్థంగా పని చేశారు. వారి మరణం చాలా అకాలంగానే జరిగిందని చెప్పాలి, కొంచెం వ్యాధిగ్రస్థులైనప్పటికి, నెమ్మదిగా అసెంబ్లీకి రావడం, వెడుతూ వుండడం జరిగేది. ఆకస్మికంగా ఉదయమే ఈ వార్త విని దిగ్భ్రాంతి చెందాము. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

Sri G. Sivaiah (Puttur) :— Mr. Deputy Speaker, let me associate myself with the feelings of our Hon'ble Chief Minister Mr. P. V. Narasimha Rao and other colleagues here on the demise of Mr A. Krisbna Rao. Sir, I know him for the past 4 years 9 months and I saw a genuine interest in him to serve the people. I would like to express that politicians generally neglect their health. Only when they are laid down, then they think of medical assistance. Like that, Mr. Krishna Rao also could not take proper medical assistance immediately when he fell sick I feel sorry for his demise and myself associate with the feelings of other Members of the House. Thank you, Sir,

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :— అధ్యక్షా. సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. కృష్ణారావుగారు చాలా నిరాడంబరంగా వుండే

వారు. వారు అసెంబ్లీలో మాట్లాడకపోయినప్పటికి, వారి దగ్గర మాట్లాడేటప్పుడు వారు ఎప్పుడూ హరిజన, గిరిజన డెవలప్‌మెంటు కొరకు, వారి అభివృద్ధి ప్రణాళికల కొరకు వారు మాట్లాడుతూ వుండేవారు. మిత్రులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ వారి ఆత్మకు శాంతి కలుగుతుందని ఆశిస్తున్నాను.

Mr Deputy Speaker ,— I rise to associate myself with the motion moved by the Leader of the House and also share the feelings expressed by other Members of the House

The question is

"That this House places on record its sense of sorrow at the demise of Sri Alluri Krishna Rao, Member, Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

The Motion was adopted NEM CON

## ELECTION OF SPEAKER

శ్రీ సి. వి. కె. రావు — అధ్యక్షా, హౌస్ కంప్లీట్‌గా అడ్జర్న్ అయితే మంచిది. స్పీకరు ఎన్నిక కూడా వున్నది. ఇవాళ కార్యక్రమమేమి తీసుకోకుండా హౌస్ పూర్తిగా ఎడ్జర్న్ అయితే మంచిది.

Mr Deputy Speaker — There will be no other business which is in the Agnda, except the election of the Speaker which is scheduled by the Governor

Sri C V. K Rao ,— Then we are conducting the business of the House

Mr Deputy Speaker .— That is scheduled by the Governor On the appointed date it has to be held Since the Governor has appointed the date, we cannot postpone the election. Only election will be conducted No other business will be taken up

श्री बदरी विशाल पित्ती —अगर कोई असमान्य परिस्थिति आजाती है तो गवरनर साहब गौर कर सकते है ।

Mr Deputy Speaker - The Governor is not here. He is at Delhi We cannot postpone the eleetion. I am sure the Members will agree with me. The election which we cannot postpone has to be carried on by the House. This is Constitutional point. Other business of the House is within our purview. The Constitutional point would arise, if we postpone the election.

శ్రీ వై. వెంకట్రావు :— అధ్యక్షా, ఏ ఉద్దేశంతో అయితే మనం ఎడ్జర్న్ చేస్తున్నామో హౌస్‌ను, ఆ ఉద్దేశమే నెరవేరకుండాపోతుంది, ఎలక్షను పెడితే. ముఖ్య

మంత్రిగారికి కూడా మనవి జేసేదేమంటే, ఎలక్షను కూడా పోస్టుపోన్ చేయమని.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ .— ఎలక్షను పోస్టుపోన్ చేయడానికి వీలుకాదు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు ,— ఎజెండాలో ఇది కూడా ఒక భాగం. అందు వలన, ఎజెండాలోనున్న పూర్తి కార్యక్రమాన్ని పోస్టుపోన్ చేయడం మంచిది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ .— షెడ్యూల్డుగా యిది గవర్నరుగారు ఏర్పాటు చేసినది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి ·— ఈ సభలోని గౌరవ సభ్యులు చనిపోయారు. ఎక్స్ మెంబరు కాదు. ఆ విషయం నిన్ననే తెలిసింది. గవర్నరు ఢిల్లీలో వున్నారు. ఎక్కడో ఇంగ్లండులో లేరు. ఆయనకు ట్రంక్ కాల్ చేసి కనుక్కుంటే బాగుండేది. హౌస్ ఎడ్జర్న్ చేసిన తరువాత ఏ బిజినెస్ కూడా ఉండదు.

श्री बदरी विशाल पित्ती · रूस मे बैठ कर राष्ट्रपति यू पी. की विधान सभा भन्ग करने के लिए आर्डिनेन्स निकाल सकते है तो क्या गवरनर दिल्ली में रहकर यहा ललेक्शन पोस्टपोन करने के बारे मे उन से सपर्क नही किया जा सकता ?

శ్రీ ఆర్. మహానంద :— చనిపోయిన గౌరవ సభ్యులకు గౌరవ సూచకంగా వారు విత్‌డ్రా చేసుకుంటే మనకు మీటింగ్ లేకుండా పోతుంది. సుబ్బయ్యగారు చెప్పినట్లు, జాతస్య మరణం ధృవం. అందువల్ల రాజ్యాంగ విషయం కాబట్టి వారు విత్‌డ్రా చేసుకుంటే చిక్కులేకుండా పోతుంది.

श्री बदरी विशाल पित्ती : ईश्वरी बाई का नाम मैने पेश किया है। वह कैसे विथड्रा कर सकती हैं। अगर वेमा रेड्डी सहब का नाम ही विथड्रा कर लिया जाए तो अच्छा है।

శ్రీ జి. వెంకటరెడ్డి :— కాన్‌స్టిట్యూషనల్ యాస్పెక్ట్ తీసుకున్నా రూల్సు ప్రకారం తీసుకున్నా స్పీకర్ ఎలక్షన్ పోస్టుపోన్ చేయడం మంచిది కాదు.

It is uncostitutional and irregular. The election should be conducted If the opposition wanted to stress that there should not be election in view of the demise of Sri Krishna Rao, it is not good. The opposition party can as well withdraw their candidate from the election.

Sri C. V. K. Rao — Everybody is particular about the demise of Sri Krishna Rao What we suggested was that since the business of the House is adjourned, it is fit and proper to adjourn the whole thing i. e. including the election by which we will be paying a fitting homage to the departed Membet. Why should the technicalities be considered ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కృష్ణారావుగారు చనిపోయినందుకు మనం దరికి సానుభూతి ఉంది. స్పీకర్ ఎన్నికను పోస్టుపోన్ చేస్తే రాబోయె చిక్కులను యెదు ర్కోడానికి సిద్ధంగా ఉంటే చేయవచ్చును. ఈశ్వరీబాయిగారు విత్‌డ్రా చేసుకున్నా వేమా రెడ్డి గారు విత్‌డ్రా చేసుకున్నా, నోటిపై అయిన తరువాత డిక్లేర్ చేయాలి. ప్రకటించ డము అవసరము. ఆ తరువాత ఎడ్జర్న్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి: (నక్రేకల్) .— ఒక వైపు కండోలెన్స్ మోషన్‌పై మాట్లాడి మరల అభినందనలు చెప్పడం బాగా ఉండదు.

Sri P Kotaiah.— Election is a part of the Agenda

Mr Deputy Speaker — Since the scheduled date was given by the Governor, we cannot postpone it

Sri B. V Subba Reddy — So far as the preparation of the Agenda is concerned, it is prepared by the Leader of the House in consultation with the Speaker, and so far as the election of the Speaker is concerned it has already been fixed by the Governor and it has to take place

क्षी बदरी विशाल पित्ती एकसवाल यह है कि मान लीजिए गवरनर साहब एक तारीख देतेहै उस तारीख पर कोई नामिनेशन आता तो फिर क्या होगा ।

मिस्टर डिप्टी स्पीकर री एलेक्शन होगे ।

श्री बदरी विशाल पित्ती मै यह सुझाव देताहू कि दोनो अपने अपने नाम विथड्रा करले तो दिवन्गत के प्रति यह उन की श्रद्धान्जली होगी ।

Sri C V. K Rao:— If we proceed with the election, we will not be paying the due respects to the departed leader to whieh-ever party he may belong If we proceed with the election, we will also be disrespecting the departed colleague. In case the election takes place, as a protest against the procedure, we will walk out

Mr. Deputy Speaker — Under Rule 7 of the Rules of Procedure and Conduct of the Business in the Andhra Pradesh Legislative Assembly, I have first to read out to the Assembly the names of the Members who have been duly nominated for the office of the Speaker together with those of their proposers. They are .

1 Smt. J Eshwari Bai, proposed by Sri Badrivishal Pitti

2 Sri K. V Vema Reddy, proposed by Sri B V Subba Reddy.

3 Sri K. V. Vema Reddy. proposed by Sri P Basi Reddy.

4. Sri K. V. Vema Reddy, proposed by Sri Challa Subba Rayudu

5. Sri K. V Vema Reddy, proposed by Sri Kaza Ramanatham.

6. Sri K. V. Vema Reddy, proposed by Sri T. Nageswara Rao.

Under Rule 7 (4) of the Assembly Rules, any member so nominated may withdraw his candidatnre before the ballot eommences.

శ్రీ కె. మునిస్వామి:— త్యాగం చేయడంలో స్త్రీలు ప్రథమశ్రేణిలో ఉంటారు. అందులో ఈశ్వరీబాయిగారు హరిజన సభ్యులు. ఒక గౌరవ సభ్యుని ఆత్మశాంతి కోసం విత్‌డ్రా చేసుకుని యునానిమస్‌గా ఎన్నిక జరిగేటట్లు చేయాలని కోరుతున్నాను.

श्री बदरी विशाल पित्ती इस तरह हम उनके प्रति ठीक ढग से श्रद्धान्जली नही दे सकते । इसके विरोध स्वरूप मै वाक-अउट करता है ।

(సర్వశ్రీ సి. వి. కె. రావు, బద్రీ విశాల్‌పిట్టి సభనుంచి నిష్క్రమించారు.)

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— ఎలక్షన్ విషయమై నేనేమి చెప్పను కాని సభ ఎడ్జర్న్ అయిన తరువాత వేరే కార్యక్రమం తీసుకోడానికి లేదు. ప్రొటెస్టుగా నేను సభ నుంచి వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి సభ నుంచి నిష్క్రమించారు.)

Mr Deputy Speaker ,— As more than one member has been duly nominated, the Assembly will now proceed under sub-rule (4) of Rule 7 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, to elect a Speaker by ballot I have requested the Secretary to call the members according to the order in which their names appear in the alphabetical list, and as each Member approaches his seat, he will be handed over a ballot paper After getting his ballot paper, each Member is requested to go into one of the officers Box, record his or her vote by putting a cross mark against the name of the candidate of his or her choice and after doing so, deposit his or her ballot paper in the ballot box kept on the Secretary's table

Before I call upon the Secretary to call out the names of Hon. Members, to avoid suspicion that canvassiug is going on in the House, Hon. Members are requested to remain in their places, go to the Secretary's seat as they are called, mark their votes within the officers's Box, put the ballot papers in the ballot box kept on the Secretary's table and then return to their seats. They are requested to avoid talking either before or after voting so that the Secrecy of the ballot may be maintained.

Now, I call upon the Secretary to call out the names of the Hon Members

(Then, the ballot was taken )

Mr Deputy Speaker — I wish to know whether there are any members who have not voted so far

(Members not voted earlier voted)

Mr. Deputy Speaker — As voting is over, counting of the ballot papers will now commence. The Secretary and the Asst. Secretary will count the votes in the Chamber itself. I nominate Sri Badrivishal Pitti and Smt B Jayaprada as tellers They will be there to watch the interests of their respective candidates After counting is over, I shall announce the result.

(Then, the votes were counted by the Secretary and the Asst Secretary in the presence of Tellers and the voting figures were presented to the Deputy Speaker for announcement )

Mr Deputy Speaker As many as 164 Hon. Members have taken part in the voting, 147 votes were valid and 17 votes were invalid. I shall announce the following figures supplied to me by the Tellers

| | | |
|---|---|---|
| Smt J Eswaribai | — — | 8 votes |
| Sri K V. Vemareddy | — — | 139 votes |

I now declare that Sri K. V. Vemareddi has been duly elected as Speaker of this Assembly. I am highly grateful, and sincerly thank all of you who have given me your whole-hearted cooperation in conducting the proceedings of the House I congratulate Sri K V Vemareddi and request the Leader of the House and the. Leader of the Opposition to conduct Sri K V. Vemareddi to the Chair.

Then, Sri K V. Vemareddi was conducted to the Chair amidst cheers, by Sri P V. Narasimama Rao, Leader of the House and Sri G. Latchanna, Leader of the Opposition

Mr. Speaker ;— I shall now adjourn the House to meet again at 8.30 A.M. tomorrow.

(THE HOUSE THEN ADJOURNED TILL HALF-PAST EIGHT OF THE CLOCK ON FRIDAY, THE 26TH NOVEMBER, 1971.)